కొంటె కథ

# పాదాలు




రామకృష్ణపరమ హంసో లేదా మరే ఋషి చెప్పాడో తెలియదుగాని, ఆడవారి అందాలు చూడకండి, వారిని తల్లులవలే చూడండి, ఎప్పుడూ వారి శరీరాలవైపుగానీ, మొఖాలవైపుగానీ చూడకండి. వారి కాళ్ళను చూడండి. పవిత్ర భావాన్ని పెంపుకోండి'' అని ఈ మాటలు మా రాజు ఎప్పుడూ చెప్తూనే ఉంటాడు. మేం కలిసినప్పుడల్లా, మేం కలిసేదెప్పుడూ మందు పార్టీల్లో గానీ లేదా ఆ పార్టీల్లోగానీ. కానీ రాజు మాత్రం మా దెబ్బకు తట్టుకోలేక ఏ పార్టీలకు వచ్చినా దూరం దూరంగానే ఉంటుండేవాడు.

మందు పార్టీల్లో స్ప్రింట్ తాగుతూ, ఆ పార్టీకి చాలా దూరమనుకోండి. ఆ ఛాయల్లో ఉండేవాడు కాదు. అంతేకాక మేం నలుగురం కలిసి తెచ్చుకునే చిన్నదాన్ని చూసి జాలిపడేవాడు. అంతేకాదు మమ్మల్ని నానా రకాలుగా దెప్పి పొడిచేవాడు. ఇది అనాగరికం, పశుత్వం, అనీ నీకు తల్లీ, చెల్లెళ్ళు లేరా అని... ఒకటేమిటి నానా సణుగుడూ సణిగేవాడు. మేం మొత్తం ఐదుగురం స్నేహితులం, అందులో రాజు తప్ప మేం నలుగురం చాలా ఎంజాయ్ చేస్తుండే వాళ్ళం.

ఆడపిల్లల్ని ఏడిపించడం, బస్సుల్లో రైళ్ళల్లో వరుసకుని నిలబడ్డం, సడన్ బ్రేక్స్ వేస్తే మీదపడ్డం, ఇక మందు పార్టీలు షరేవనుకోండి. ఇక రోజుకో సినిమా... రోజుకో బూతునవల, ఫొటోగ్రాఫ్ బుక్స్, కేసెట్స్... ఓహ్! జాయ్ అంటే అదే కదా! నెలకో మారు గ్రూప్‌గా ఒక చిన్నదాన్ని 'లంకలక్ష్మి కంపెనీ' నుండి తెచ్చుకునే వాళ్ళం. పాపం రాజు అన్నిటికీ దూరం.

మేం రాజును ఏం అనలేకపోయేవారం. అతను చాలా మంచివాడు. వాళ్ళనాన్న చాలా మోతుబరి రైతు. ఆ టౌన్‌కు పది మైళ్ళ దూరంలో ఉండేది వాళ్ళ ఊరు. రాజుకు ఒక రూంను తీశారు వాళ్ళనాన్నగారు. వారం వారం ఆ ఊరు వెళ్ళొస్తుండేవాడు రాజు. బోలెడు ధనం. పాలేర్లు, నౌకర్లు, నాలుగు ట్రాక్టర్లు, పెద్ద వ్యవసాయం, పాలు, పెరుగు, ఒకటేమిటి సమస్తం ఉండేవి. రాజును చిన్నప్పటి నుండి చాలా నిబంధనలతో పెంచారు వాళ్ళ తల్లిదండ్రులు. రాజు చెల్లెలు శాంతి. ఆమె ఎంతో గొప్పది సంస్కారంలో. వాళ్ళ ఇల్లు ఓ నందనవనం. ఆనందనిహారమందిరం. అంత హాయిగా ఉంటారా ఇంట్లో అందరూ. ఆఖరికి వారి పనిమనిషితోసహా. ఇంకో విశేషమేమంటే రాజు మాకు ఫైనాన్షియల్ కూడా, మా కష్టాల్లో అతనో దీపిక. మా చదువులు చాలా సర్దాగా అయ్యాయి. అందరం పాసయ్యాం. ఎటువారటూ పోయాం. అందరికీ పెళ్ళిళ్ళు అయ్యాయి. మాలో ముగ్గురు చాలా దూరప్రాంతాలకు 'కడుపు' కోసం వెళ్ళిపోయారు. నేను మా ఊరికి దగ్గర్లో జూనియర్ కాలేజీలో జూనియర్ లెక్చరర్‌గా చేరాను. రాజు హైదరాబాదులో ఉన్నాడు. అతను చాలా హై పొజిషన్‌లో ఉన్నాడు. రాజు ఒక బిజినెస్ ఎంటర్‌ప్రైజెస్ నడుపుతున్నాడు. ఒక ఫ్యాక్టరీ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉన్నది. అతనికీ పెళ్ళయ్యింది. భార్య రూపవతి, గుణవతే కాదు మంచి తెలివికలది కూడా. ఆమె అతని బిజినెస్‌లు చూస్తుంటుంది.

అనుకోకుండా నేనీ మధ్య హైదరాబాద్ వెళ్ళాను అప్పుడు రాజును కలిశాను.

రాజు పరిస్థితి చాలా బాగున్నది. చాలా ఎత్తుకు ఎదిగాడు. అన్ని విధాలా అన్ని రకాలా సెటిల్ అయ్యాడు.

కానీ అతను ఇదివరకటంత 'ఫ్రెష్'గాలేదు.

అదే అడిగాను. 'నీతో మాట్లాడాలి. సాయంత్రం కలుసుకుందాం అన్నాడు.

"సరే అలాగే ఎక్కడ" అన్నాను.

"త్రీ ఏసెస్" అన్నాడు.

"నేను స్టన్ అయ్యాను. అది బార్, అంతే కాదు అక్కడ కేబరే కూడా ఉంటుంది.

"అది బార్ కదా..." అన్నాను.

"తెలుసు. నువ్వు అక్కడికి సెవన్ కల్లా రా. నేను అక్కడికి వస్తాను" అంటూ ఫైల్స్‌లో మునిగిపోయాడు.

నేను ఆ షాక్‌నుంచి తేరుకోలా! అయినా నిద్రలో నడిచిన రోగిలా రోడ్డుమీద పడి, ఆటోలో నేనుండే ప్లేస్‌కు వచ్చాను.

సాయంత్రం ఏడింటికి సరిగ్గా అక్కడే ఉన్నాను. రాజా కరెక్టుగా ఏడింటికి అక్కడకు వచ్చాడు. అప్పటికే మాకో టేబుల్ రిజర్వు చేసి ఉన్నది. డయాస్‌కు చాలా దగ్గరగా అంటే కేబెరే చేసేవాళ్ళను అతి దగ్గరగా చూడవచ్చునన్నమాట.

సరే, లోపల కూర్చున్నాం. ఏవేవో మాట్లాడుకుంటున్నాం. ఇంతలో వచ్చాడు. ఏంకావాలి సార్!" అంటూ

"నీకేం కావాలి" అడిగాడు.

"నాకో మేక్‌డోవెల్, నీకు ప్రింట్" అన్నాను.

"నాకూ మేక్‌డోవల్" అన్నాడు. నేను నిరుత్తుడినయ్యాను. అయినా కప్పిపుచ్చుకుని...

సరే.. అన్నాను.

బేరర్ రెండు గ్లాసులు, మెక్‌డోవెల్ పింట్ ఇంకా తిను బండారాలు అంటే స్నాక్స్ అవీ తెచ్చి పెట్టాడు. మొదటి పెగ్గు ఫిర్స్ కొట్టి "ఏమిటి రాజా సడన్‌గా ఇలా మారిపోయావ్" అన్నాను.

"అంతా ఓకథ" అన్నాడు.

"చెప్పు వింటాను. నా చేతనయినంత సహాయం చేస్తాను" అన్నాను. అప్పుడే కేబరే మొదలయ్యింది. చేసేవాళ్ళు తైతక్కవేషాలేస్తూ అన్ని టేబిల్స్ దగ్గరకూ వచ్చి ప్రతి వారికీ షేక్ హేండ్ ఇస్తున్నారు రాజా ఎవ్వరికీ షేక్‌హేండ్స్ ఇవ్వలేదు.

రాజా చెప్తున్నాడు.

* * * *

"మీరు జీవితాలను చాలా ఎంజాయ్ చేశార్రా!" అన్నాడు.

"ఆ ఎంజాయ్ నా మొఖం. ఇప్పుడు తలుచుకుంటే వెగటు వేస్తుంది. మరీ పెళ్ళాం దగ్గర పడుకున్నప్పుడు మా నల్గురి సనలే గుర్తువచ్చి అసహ్యం అనిపిస్తుంటుంది..." అన్నాను మనస్ఫూర్తిగా

"అది కాదు నేననేది. మీరు జీవితంలో చాలా అనుభవించారు. కాని నేను... నేను అర్థంకాని ప్రిన్సి

**అతను ఆమెను ఏం చేస్తున్నాడా.... అని మెల్లిగా కళ్ళు విప్పి చూశాను అతను ఆమె పాదాల వైపు కూర్చున్నాడు. కర్టెన్ లేకున్నా మధ్య ఖాళీలోంచి కనపడుతూనే ఉంది కొద్దిగా లైటు పడుతూనే ఉంది**

పుల్స్‌తో చాలా ఆనందాన్ని కోల్పోయాననుకుంటాను.

"ఏమిటీ!" అడిగేను.

"పెళ్ళాందగ్గర పడుకోవటం. పది నిమిషాలు యాంత్రికంగా కెమికల్ యాక్షన్‌కు గురికావటం. తిరిగి రొటీన్... రొటీన్..ఇల్లు, ఆఫీస్, ఫైల్స్ మనీ మనీ... ఇదే నా జీవితం..."

"మరి..."

"స్పందన అవసరం లేదా?"

'ఎటువంటి స్పందన..'

"అదేరా... హృదయం స్పందించాలి.. కలకాలం.. అది మనకు గుర్తుండాలి. తిరిగి తిరిగి మన హృదయంలో దోబూచులాడాలి..."

"కవిత్వం కూడా వస్తున్నదే..."

"కవిత్వం రాస్తున్నా కూడా.."


"నీకీ స్పందన అనే పదం నేర్పిన ఆ సుందరి ఎవరో..."

"ఆ సుందరి కనుక తెలిస్తే... ఇక ఇంత క్షోభ ఎందుకూ ఇంత బాధ ఎందుకూ..."

"ఇంతకీ ఏం జరిగింది"

నేనో రోజు హైదరాబాదు నుండి మద్రాసు ఎ.పి ఫస్టుక్లాసు బోగిలో వెళుతున్నా! ఆ బోగిలోనే ఒక వైఫ్ అండ్ హస్బెండ్ ఎక్కారు. నీకు తెలుసుకదా. నేను ఆడవారివైపు అసలు చూడను. అలాగే ఎవరో మొగుడూ పెళ్ళాలు అనుకొని ఏదో మేగజైన్ చూసుకుంటున్నాను.

వాళ్ళసంగతే మరిచిపోయాను. విజయవాడలో డిన్నర్ చేసి తిరిగి రైలెక్కాను. మరి వాళ్ళు ఏం చేశారో తెలియదు. నా బెర్తుకు ప్రక్కన అంటే అపోజిట్ కాదు. రైట్ సైడ్ అన్నమాట. వాళ్ళు ఉన్నారు. ఇద్దరూ క్రింద బర్తులేననుకుంటాను. నేను విండోకి ప్రక్క సింగిల్ బెర్తు కింద ఉన్నాను. విజయవాడ నుంచి రైలు బయలుదేరింది. తెనాలి దాటింది. ఒంగోలు దాటింది. అప్పటికి అందరూ పూర్తి నిద్రలో ఉన్నారు కర్టన్లు వేసుకొని. నాకు నిద్రబాగానే పట్టింది. కాని ఎందుకో మెలుకువ వచ్చింది. ఇంతలో చాలా సన్నగా రైట్ సైడ్‌నుంచి మాటలు వినపడుతు



న్నాయి. చాలా చిన్నగా.

"ప్లీజ్ వద్దండీ..."

"ప్లీజ్ ఒక్కసారి".

"అబ్బ! ఎవ్వరయినా చూస్తే..."

"ఎవ్వరూ చూడరు. అందరూ నిద్దర్లో ఉన్నారు.."

"ఊ"

"అతను ఆమెను ఏం చేస్తున్నాడా... అని మెల్లిగా కళ్ళు విప్పి చూశాను. అతను ఆమె పాదాలవైపు కూర్చున్నాడు. కర్టెను వేసుకున్న. మధ్య ఖాళీలోంచి కన్పడుతూనే ఉంది. కొద్దిగా లైటూ పడుతూనే ఉంది.

**ఆమె పాదాలను రెండిటినీ జాగ్రత్తగా చేతుల్లోకి తీసుకున్నాడు. కళ్ళకు అద్దుకున్నాడు. పెదాలతో వాటిని ముద్దులు పెట్టాడు. మెల్లిగా వాలికతో, ఆ పాదాలను రాశాడు!**

ఓహ్! ఎంత అందంగా ఉన్నాయి. ఎంత ఆరోగ్యవంతంగా ఉన్నాయి. రోజ్ కలర్ లో. పట్టుకుంటే మాసిపోతాయా అన్నంత మృదుత్వంగా ఉన్నాయి. కాళ్ళకు గోరింటాకు సిగ్గుపడేట్లుగా ఆమె పాదాలు మెరిసిపోతున్నాయి. ఆ వేళ్ళ సౌకుమార్యం, ఆ వేళ్ళ పొందిక, ఆ పాదాలను అంటిన బంగారపు మెట్టెలు, ఆ కాళ్ళు అతను ఎత్తినప్పుడు జారి ధగధగ మెరిసే బంగారపు పట్టాలు... అతను మెల్లిగా ఆ పాదాలను తన వళ్ళో ఉంచుకున్నాడు. ఆమె సీటుపై చేరి తర్వాత మెల్లి మెల్లిగా.. ఆమె చీరను పైకి పైపైకి ఎత్తుతూ మృదువుగా స్పృశిస్తూ నాల్కతో తడుముతూ... వోహ్! అతనెంత ధన్యుడు! ఆమెను పొందినందుకు ఆమె పాదాలు, పిక్కలు పురువులు, ఎంత అందంగా ఉన్నాయి. మనిషి ఇంకెంత అందంగా ఉంటుందో.. నాకు మనస్సు ఆగటంలేదు... అతనేం చేస్తాడు ... అంత సుకుమారాన్ని... అంత అందాన్ని..

**అబ్బా! మూల్గింది ఆమె**

**అతను చిన్నగా గిచ్చాడు ఆమెను ఎక్కడో**

"అంతగానా!" అంది ఆమె మెల్లిగా.

అతను నవ్వేడు...

అంతలో ఏదో స్టేషన్ వచ్చింది. బండి ఆగింది. ఎ.సి కంపార్ట్‌మెంట్ కాబట్టి పెద్ద డిస్ట్రబెన్సేంలేదు.

అతను మద్రాసు చేరే దాకా నిద్దర పోలేదు. ఆమెను నిద్రపోనీయలేదు. కేవలం వోరల్ సెక్స్ మాత్రమే జరిగింది. అయితేనేం ఎంత సౌఖ్యం ఉందా సెక్సులో. నేను నిద్రపోలేదు.

## వృద్ధాప్యం ఇక లేదోయ్!



*వృద్ధాప్యాన్ని చూసి బెంబేలు పడిపోయే వాళ్ళందరకీ ఓ శుభవార్త. వృద్ధాప్యాన్ని జయించడం సాధ్యమే అని శాస్త్రజ్ఞుల అభిప్రాయం. ఇది కేవలం ఊహాగానాలు మాత్రమే కావండోయ్. ఇటలీలోని కొందరు శాస్త్రవేత్తలు ఒళ్ళు హూనం చేసుకుని మరీ తెలుసుకున్న కొత్త రహస్యం ఇది. ఛాతి భాగంలోవుండే థైమస్ అనే ఎండోక్రైన్ గ్రంధికి వృద్ధాప్యం రాకుండా చేసే శక్తివుందని వీరి పరిశోధనల్లో తేలిందట. వీరి పరిశోధనలు ఫలించి ఆచరణ సాధ్యమైతే వృద్ధాప్య రాక్షసిని సుదూర తీరాలకు తరిమికొట్టవచ్చు!*

స్టేషన్ రాగానే.... అందరూ ఎవరివి వారు సర్దుకుంటున్నారు. నేను అప్పుడే చూశాను ఆమెను. నిజంగా దివి నుండి భువికి దిగి వచ్చిన దేవతలా ఉన్నది. బొమ్మలా ఉన్నది. ఎక్కడి అవయవం అక్కడ, ఎక్కడ అందం అక్కడ రాత్రి అంత చిలిపితనం చిందించిన ఈమేనా.. ఆమె... అనేట్లుగా ఉన్నది. ప్రతి మూవ్‌మెంట్ ఒక రసాస్వాదనమే. అతన్ని చూశాను అప్పుడు. అతనూ బాగున్నాడు. నిజంగా అదృష్టవంతుడు" అని ఆగాడు.

"ఇంతకీ ఏమిటి జరిగింది నీకు.." అన్నాను.

"అటువంటి స్త్రీని తాకని జన్మ ఎందుకురా...' అన్నాడు రెండో రౌండ్ కోసం గ్లాసు నింపి.

"అమ్మా! నా బిడ్డా! ఇట్లాగొచ్చినవ్! అనుకొని ఆమెను తిరిగి కలుసుకున్నావా అన్నాను.

"ఛ...ఛ... ఆమె వివాహిత! అతని అదృష్టాన్ని అభినందించానే గానీ... ఆమెను తప్పు తప్పు" అన్నాడు.

"వోరి...నీ ప్రిన్సిపుల్స్ మండా. ఇంతకీమరి అటువంటిది ఎక్కడైనా దొరికిందా... అన్నాను"

"ఏమిటో దొరికేది... కొన్నివేలు తగలేశాను.. డబ్బుకు చాలామంది వచ్చారు కానీ... ఆ అనుభూతి... ఎలా వస్తుంది."

"వచ్చినవారి ఎవ్వరి పాదాలు నచ్చలేదా..."

"పాదాలేకాదు మనుష్యులే నచ్చలేదు"

"అయినా నాకు తెలియక అడుగుతాను. నీకు ఇంత సడన్‌గా ఈ పాదాల పిచ్చి పట్టుకుందేమిట్రా అబ్బాయ్! హాయిగా ఇంట్లో అందమైన పెళ్ళాం ఉండగా..."

"నేను నా భార్యకు అన్యాయం చేయటంలేదు.!"

"నిజమే. చేయడంలేదు. కానీ మనస్సును డైవర్ట్ చేసుకున్నావుకదా... పిచ్చి స్పందనలకు.."

"ప్లీజ్! పిచ్చి స్పందనలు అనకు. నీకు తెలియదు నేనా క్షణాన పొందిన ఆనందం. ఆ ఆనందం.. నిజం నా జన్మలో నేనంత ఆనందాన్ని అనుభవించలేదు. ఆఖరికి నా శోభనం గదిలో కూడా"

వాడంత సిన్సియర్‌గా చెప్తుంటే ఇంకేం మాట్లాడలేకపోయాను. అంతలో టాప్స్ ఊడదీసి కేబరేలు చేస్తున్నారు సుందరీ మణులు. వాడింతవరకూ అటువైపు కూడా చూడలేదు. అదేం పిచ్చో అర్థంకాలేదు 'వెళ్దాం' అన్నాడు సడన్‌గా.

'షో' కానీ అన్నా.

"షోనాసాడా... ఖాళీగా కూర్చోని మాట్లాడుకోవటానికి వచ్చాం. వాళ్ళ రూపాలు చూసి ధన్యత చెందటానికి కాదు..." అంటూ లేచాడు. అప్పటికే బిల్ అయిపోయింది. టిప్ బేరర్‌కు వేసి వాడి వెంట నడిచాను.

"ఒరే నాకు అటువంటి అనుభూతి కావాల్రా! జీవితాంతం నా హృదయంలో దాచుకునే థ్రిల్ కావాల్రా! ఎంతో కాస్ట్లీ అమ్మాయిలు వచ్చారు. కానీ నా అనుభూతి వారికి అక్కరలేదు. వారికి డబ్బుకావాల్సి వచ్చిన 'పని' త్వరలో 'ఐ'పోవాలి. అంతే కానీ అవతల వ్యక్తి భావనలు వాళ్ళకు అక్కరలేదు. ఒకసారి చాలా అందమైన అమ్మాయిని అరేంజ్ చేశాడు మా దీపక్ గాడు. వాడు ఫైవ్‌స్టార్ హోటల్ మేనేజర్ లే. ఆ అమ్మాయి చాలా బాగుంది. నాకు నచ్చింది. గదిలో... ఆమె పాదాలను పట్టుకొని నేను నమస్కరించాను... అంతే! నాకు పిచ్చి పట్టినట్లుగా చూస్తూ బెంబేలెత్తిపోయి, పని కానివ్వాలంటూ తొందరపెట్టేసింది. పనేం కాదు. ఇదేపని అంటే... అంతే! నన్ను పిచ్చివాడ్ని చూస్తున్నట్లు చూసి అయితే నేనే వెళ్తానంటూ వెళ్ళిపోయింది'' అన్నాడు.

డ్రైవ్ చేస్తూ చెప్తున్న వాడి మాటలకు నాకు బాధ, నవ్వు రెండూ వచ్చాయి. అదే మా దగ్గర అంటేనా. ఆ అమ్మాయిని పిచ్చి పిచ్చిగా రేప్ చేసి ఇంటికి పంపి ఉండేవాళ్ళం. ఆ వయస్సు, ఆ ఉద్వేగాలు అట్లా ఉండేవి అప్పుడు.

కారాపి..."రేపు ఆఫీసుకురా! ఏదో మాట్లాడాను. ఏం అనుకోకు" అంటూ నా సమాధానం కోసం

చూడకుండా కూడా వెళ్ళిపోయాడు.

నేను ఆలోచనల్లో పడ్డాను.

"కేవలం ఆ అమ్మాయి అబ్బాయి ఆ సెక్సుకే ఇతను ఇలా భ్రమచెందాడా? లేక అది అనుకోనటువంటి స్పందనా! మరి మంచి అందమైన భార్య ఉన్నది కదా! అటువంటి స్పందనలు ఇంట్లో లభించటంలేదా? డబ్బు పెట్టికొంటే అనుభూతులు దొరకవు కదా! ఆత్రం తీరటం తప్ప, ఇతగానికి ఆత్రం లేదు కదా అనుభూతులు తప్ప. మరి ఇలా.. త్రాగుడూ.. డబ్బూ వేస్ట్ చేస్తున్నాడేమో! మరి వీడికి ఎప్పుడు మోక్షం...

*  *  *  *

మర్నాడు ఆఫీసుకు వెళ్ళాను. ఫ్రెష్‌గా ఉన్నాడు. నాలుగు ఫోన్లమీద మాట్లాడుతున్నాడు. చాలా బిజీగా. నన్నుచూస్తూనే "ఎప్పుడొచ్చావ్?" అన్నట్లుగా మొహం పెట్టాడు. వాడేనా రాత్రి నాతో మాట్లాడింది. అని అనిపించేట్లుగా ఉన్నది వాడి మొఖం. నన్ను కూర్చోమన్నట్లు తలాడించి ఫోన్లతో కుస్తీ పడుతున్నాడు.

ఇంతలో వాళ్ళావిడ వచ్చింది. ఏవో ఫైళ్లతో "చూడు శశీ! ఈ ఫైలు చూసి ఆ అడ్రస్‌కు మన సరుకు రెండు లోడ్స్ పంపిస్తున్నామని టెలెక్స్ పంపు.. అంటూ ఇంకెవరికో చెప్తున్నాడు. తనూ కూర్చుంది కాలు మీద కాలు వేసుకుని. అప్పుడు చూశాను. ఆమె ముఖం ఎంత అందమైందో ఆమె పాదాలు అంత దారుణంగా ఉన్నాయి. అవి ఎట్లా ఉన్నాయంటే మాయా బజార్‌లో సావిత్రి పాదాలు సడన్‌గా ఎస్.వి.రంగారావు పాదాలుగా మారుతాయి అట్లా ఉన్నాయి. మరీ అంత దారుణం కాదు కానీ బ్రె పాదాలు వెంట్రుకలుగా. కాళ్ళకూ వెంట్రుకలున్నాయి. ఆమె ఎంత చక్కనిదయినా.... పాపం? రాజుకు అనుభూతిని, స్పందనను కాకుండా చేశాయీ పాదాలు! ఆమె కేం తెలుసు అతని మనస్సు!

పాపం! శశమ్మ!

రాజు మాట్లాడటం ఆపాక నా వంక చూసి "ఏం అన్నయ్యా ఎట్లా ఉన్నారు.. ఏమిటీ అనే యోగక్షేమాలు కనుక్కుంది. శశి.

అప్పుడు నిజంగా బాధపడ్డాడు "పాపం! శశమ్మ" అని.

రాజు మన లోకంలో లేదు

నేను శశికి చెప్పి బయటపడ్డాను

వాడి స్పందన తాత్కాలికమా! శాశ్వతమా! అనేది తేలలేదు నాకు.

ఎందుకంటే వాడు దేవదాసు కాలేదు. కాలేదు!

ఇకనేం!

బ్రతకనేర్చినవాడా?

మరి వాడికి పిల్లలు పుట్టారుకదా!

## శృంగారవీధి



# ఇంద్రసేన

మౌద్గల్యుడనే ముని భార్య పేరు ఇంద్రసేన. ఆయనకు కుష్ఠురోగం వచ్చినా ఆవిడ అసహ్యించుకోలేదు. భర్తను వదిలిపెట్టి పోలేదు. ఎందుకంటే ఆయన ప్రభావం శక్తియుక్తులు ఆమెకు తెలుసు కాబట్టి. ఓర్మితో చాలాకాలం ఆమె అతడికి పరిచర్యలు చేసింతర్వాత ఏమిటి నీకు ఇష్టం అని అడిగాడాయన. అప్పుడు ఇంద్రసేన చెప్పిందికదా నాకు సంసార సౌఖ్యం లేనేలేదు. నాకు సంసారసౌఖ్యం పైన ఎంతో మనస్సుంది. మీ తపశ్శక్తివల్ల ఐదుగురిగా విభక్తమై నాకు కామసౌఖ్యం కలిగించండి అని అడిగింది జంకూ బొంకూ లేకుండా. అతడావిధంగానే ఆమెను సంతోష పెట్టాడు. అలానే ఆమెతో ఉండిపోవటం ఇష్టంలేక తపస్సు చేసుకోవటానికి వెళ్ళిపోయాడు. అయితే ఆమెకింకా కోరిక తీరలేదు. తృప్తి కలగలేదు. ఆ మరుసటి జన్మలో ఆవిడ కాశీరాజు కూతురుగా పుట్టింది. చాలా కాలం వరకు ఆమెకు పెళ్ళికాలేదు. తన దురదృష్టానికి దుఃఖపడి ఆమె శివుణ్ణి గూర్చి తీవ్రమైన తపస్సు చేసింది. ఆ తపస్సుకు మెచ్చి ఒకరి తర్వాత ఒకరుగా యముడు, వాయువు, ఇంద్రుడు, అశ్వనీ దేవతలు ఆమెను పెళ్ళి చేసుకుంటామని వచ్చారు. కాని ఆమె ఎవరినీ పెళ్ళాడకుండా ఇంకా ఘోరమైన తపస్సు చేసింది. అప్పుడు శివుడు ప్రత్యక్షమై ఏంకావాలి నీకు అని అడిగాడు. అప్పుడామె ఆత్రంగా నాకు భర్త కావాలి. నాకు భర్తకావాలి అని ఐదుసార్లు పలికింది. అయితే నీకు ఐదుగురు భర్తలను ఇస్తాను అన్నాడు శివుడు. అదెట్లా సాధ్యం అని ఆమె ఆశ్చర్యపడింది.

ఆమె తర్వాత జన్మలో ద్రుపద మహారాజుకు కూతురుగా పుట్టింది. పంచపాండవులీమెను పెళ్ళి చేసుకున్నారు. ఐదుగురికీ భార్య కావడానికి ద్రుపదుడు ఒప్పుకోకపోతే వ్యాసులవారు ఈ వృత్తాంతం చెప్పి అతణ్ణి సమ్మతింపచేశారు. ఈ కథ భారతంలో నన్నయ్యగారు ఎంతో అందంగా వ్రాశారు.

మంజుశ్రీ



ఇటీవల శ్రీ త్యాగరాయగానసభలో శ్రీ త్రిపురనేని సుబ్బారావు షష్టిపూర్తి సన్మానోత్సవంలో శ్రీ సుబ్బారావుగారిని సన్మానిస్తున్న జస్టిస్ చల్లా కొండయ్య. ప్రక్కన ఉన్నవారు జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డా. సి.నారాయణరెడ్డి.